COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 3 జూలై, 2020.

**కరోనా నివారణకు చర్యలు తీసుకోవాలి**
**ప్రతి కుటుంబానికి నెలకు రూ.7,500 చెల్లించాలి**
**సిపిఎం జనరల్ బాడీ సమావేశం డిమాండ్**

రోజు రోజుకీ విస్తరిస్తున్న కరోనా వైరస్ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ రాష్ట్ర కేంద్రం సభ్యుల సమావేశం శుక్రవారం ఆన్‌లైన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. మధు, కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయన్నారు. సహజీవనం చేయాలని నిర్లక్ష్యం పూరితంగా సమాధానాలు చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన బాధితులకు కూడా రాష్ట్రప్రభుత్వం కరోనా పరీక్షలు నిర్వహించలేక వెనక్కు పంపుతుందని విమర్శించారు. కరోనా బారిన పడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అందరూ ప్రభుత్వ వైద్య సేవల్ని విస్తరింపచేయాలని కోరారు. లాక్‌డౌన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు నెలకు రూ.7,500లు, ప్రతి ఒక్కరికి 10 కెజీల బియ్యం ఆరు నెలల పాటు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. గోడౌన్లలో 10 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు మూలుగుతున్నాయని, వీటిని ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. కరోనా వంటి సంక్షోభం సమయంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్యాసింజర్స్ రైళ్ళను ప్రైవేటీకరించడం వల్ల ప్రజలపై భారం పడుతోందని, ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్లపరం అవుతాయని హెచ్చరించారు. విద్యుత్ బిల్లు వలన సబ్సిడీలు ఆపేస్తారని, చార్జీలు పెరుగుతాయన్నారు. వ్యవసాయ ఆర్డినెన్సుల ద్వారా రైతు నడ్డి విరగ్గొట్టి కార్పొరేట్ వ్యవసాయాన్ని తీసుకొచ్చే కుట్ర చేస్తోందన్నారు. వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించే ఆలోచనను కేంద్రప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను రోజురోజుకు పెంచుకుంటూ సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వలస కార్మికులను ఏ పార్టీ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వలస కార్మికులకు సిపిఎం అండగా ఉందని తెలిపారు.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి